

నవోదయ ఫలితాల్లో ఏటీఆర్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని ఏటీఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ. సాయి తేజ ఆరో తరగతి ప్రవేశం కొరకు నిర్వహించిన జవహర్ నవోదయ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు నవోదయ, గురుకుల సీట్లు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాజ్, శివకుమార్, చందూలాల్, కృష్ణ, జి రాణి, మనిషా, ఉశాంత, విష్ణు కళ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మహమ్మదాబాద్: ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ రఘు యాదవ్, పరిగి డిఎం పవిత్ర లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేశాయిపల్లి(నంచర్ల గేట్) ఎక్స్ రోడ్ బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు పాస్ కౌంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బస్సు పాస్ కోసం విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు అందుబాటులో బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బస్సు పాస్ వినియోగించే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం పవిత్ర తెలిపారు.

వరి పంటకు సాగునీరు ఎట్లా ?

- వర్షాలు లేక ...వరదలు రాక
- ఖాళీ అయిన రిజర్వాయర్లు
- వర్షాలు కురిసిన వరదలు లేకుంటే వరి నాట్లు ఆలస్యం
- పత్తి తర్వాత అధిక సాగయేది జిల్లాలో వరి పంట
- ఈనెల 25 నుంచి పంటలు సాగు చేయాలని ప్రభుత్వం సూచన
- నైరుతి ఉతుపవనాల ఆలస్యంతో వరి పంటపై ప్రభావం



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న రిజర్వాయర్ లన్నీ ఖాళీ అయ్యాయి. జిల్లాలో పత్తి కంది ఆముదం వేరుశెనగ వంటి పంటలు వర్షం మీద ఆధారపడి సాగు చేస్తే వరి మాత్రం రిజర్వాయర్లు బోరు బావుల ఆధారంగా సాగు చేస్తారు. పత్తి తర్వాత వరి పంటను ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద 3.40 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుంది. కోయిల్ సాగర్ కింద 50250 ఎకరాలు రాజీవ్ బీమా 2.03 లక్షల ఎకరాలు నెట్టెంపాడు 2 లక్షలు జూరాల కింద లక్ష 30 వేల రూపాయలు వరి పంట సాగుతుంది. చెరువులు బోరుబావుల కింద మరో లక్ష ఎకరాలు సాగులో ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో 6675 చిన్న పెద్ద చెరువులున్నాయి. అటు పెద్ద రిజర్వాయర్లు ఇటు చిన్న చెరువులలోను జలాలు అడుగంటాయి.దీంతో ఆలస్యంగా వరి నారు వేయడం మొదలయితే ఆశించిన స్థాయిలో దిగుబడులు రావు. పైగా అనేక చీడ పీడలకు గురయ్యి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. వర్షాల లేక వరదలు రాక వరి నాట్లు ఆలస్యం కావడం వల్ల ప్రత్యామ్నాయ సాగుపై అధికారులు రైతులకు చైతన్యం కల్పించాల్సి ఉంది.

ఎండిపోయిన రిజర్వాయర్లు కాల్వలు

జిల్లాలో సాగునీటి కోసం ఏర్పాటుచేసిన కాల్వలు రిజర్వాయర్లన్ని ఎండిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం సాగును నెల రోజుల ముందు ప్రారంభించాలని చెబుతున్నప్పటికీ వరికి సాగునీటి సమస్యను అధిగమించే పరిస్థితులు లేవు. జూరాల ద్వారా సాగునీటిని రబిలోనే వారబంధి ద్వారా అందించారు. అయినా చివరి దశలో సాగునీరు లేక వేలాది ఎకరాల వరి పంట ఎండిపోయింది. తాజాగా శ్రీశైలం కోయిల్ సాగర్ జూరాల ప్రాజెక్టులు డెడ్ స్టోరేజ్ కి పడిపోయాయి. జూరాల నెట్టెంపాడు బీమా రిజర్వాయర్లు సైతం వట్టిపోయాయి. ఇప్పటివరకు వరి నారుమల్లు మొదలు కాకపోవడంతో అదును దాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరికి దాటిపోతున్న సమయం

వరి సాగుకు సమయం మించిపోతుంది.జూన్ మొదటి వారంలోనే వరి నారుమల్లు వేయాల్సి ఉంది. జూన్ చివరి వారం వచ్చినా వరి నారుమల్లకు నీరు రావడం లేదు. ఇంకా వర్షాలు లేక చెరువులు వెలవెలబోతున్నాయి. వనపర్తి లో రాజుల కాలం నాడు నిర్మించిన సప్తసముద్రాలలో సైతం నీరు లేకుండా పోయింది. బోరు బావులు ఎండిపోయాయి. వర్షాలు వస్తే తప్ప వరి పంట సాగు కష్టమేనని రైతులు అన్నారు.

ముందుచూపు లేకపోవడం వల్లే

ముందు చూపు లేకపోవడం వల్లనే రిజర్వాయర్లు ఖాళీ అయ్యాయి. ముఖ్యంగా పెద్ద రిజర్వాయర్లలో అంచనాలు లేకుండా నీటిని కిందికి వదలడం వలన సాగునీటి సమస్య ఏర్పడింది. ముఖ్యంగా జూరాల గేట్లను ప్రతి ఏటా సరి చేయాల్సి ఉంది.జూరాల రిజర్వాయర్ నీరంతా కిందికి వెళ్లిపోయింది. విద్యుత్ వాడకం పేరుతో శ్రీశైలం నీటిని తెలుగు రాష్ట్రాలు పోటీపడి తోడాయి. ఇప్పుడు రిజర్వాయర్లన్నీ డెడ్ స్టోరేజ్ పడిపోవడంతో నారుమళ్ళకు నీరు లేక రైతులు విలవిలలాడుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న రిజర్వాయర్ లన్నీ ఖాళీ అయ్యాయి. రిజర్వాయర్ లపై ఆధారపడి సాగు చేసుకునే పంటల సాగు ఆలస్యం కానున్నది. పవనాలు రాక పోవడంతో వరి పంటపై తీవ్ర ప్రభావం పడనుంది. వరి నాట్లను రోహిణి కార్తిలోనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.ఇప్పటికే నారు మల్లు వేయకుండా సమయానికి సాగు కావడం కష్టం. జిల్లాలో పత్తి తర్వాత అధికంగా సాగు అయ్యేది వరి పంట. నైరుతి రుతుపవనాలు జిల్లాకు ప్రవేశించడం ఆలస్యం కావడంతో వరి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరదలు వచ్చి రిజర్వాయర్లు నిండితే తప్ప వరి పంట సాగు అయ్యే అవకాశాలు లేవని రైతు సంఘాలు నాయకులు తెలిపారు.

సోనా మసూర్ కి దాటిపోయిన సమయం

సోనా మసూరి నాటుకోవడానికి సమయం దాటిపోయింది. అందుకే రైతులు నారుమల్లు వేయకుండా విత్తనాలను వెదజల్లే పద్ధతిని ఉపయోగించాలి. దీనివల్ల గడిచిన నెల రోజుల సమయం కలిసి వస్తుంది. ఇకనుంచి సోనా మసూరి కాకుండా హంస విత్తనాలను వేయాలి. ఇంకా మీకు ఏమైనా అనుమానాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలి.

జెడీఏ మహబూబ్‌నగర్

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అద్వానం

- మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహసీల్దార్



మమ్మదాబాద్ : మేను ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే పాఠశాలలో మేను ప్రకారం మధ్యాహ్న భోజనం అందడం లేదు. ఉడికి ఉడకని అన్నం, నీల్లచారు కూరగాయలు, వారంలో మూడు...రోజులు గుడ్డు విద్యార్థులకు అందించాలన్న మెను లో పొందపరచిన మండలంలోని అది చాలా పాఠశాలల్లో అమలు కావడం లేదు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం శుక్రవారం విద్యార్థులకు గుడ్డు ఇవ్వాలి విద్యార్థులకు గుడ్డు ఇవ్వకపోవడంతో మేను ప్రకారం పాటించకపోవడం వంట నిర్వాహకులు, ఉపాధ్యాయుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులను ఈరోజు మేను ఏంటి.... విద్యార్థులకు గుడ్డు ఇవ్వడం లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇది అడుగుతుండగానే అక్కడ ఉన్న నిర్వాహకులు ఉరుకులు పరుగులతో పక్కనే ఉన్న పండ్ల షాపుకి వెళ్లి అరటి పండ్లు తీసుకువచ్చి, విద్యార్థులకు భోజనం ప్రారంభించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెను ప్రకారం శుక్రవారం కూరగాయ, సాంబరు, గుడ్డు ఇవ్వాల్సి ఉండగా విద్యార్థులకు నీళ్లచారు,అన్నం వడ్డించారు. గుడ్డు ఈరోజు అనుకోకుండా ఇవ్వలేకపోయామని తహసీల్దార్‌కు వివరించే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు పలుమార్లు హెచ్చరించిన తమ మాట పట్టించుకోకపోవడం లేదని తహసీల్దార్ వివరించారు. కనీసం విద్యార్థులకు మెను ప్రకారం మంచి భోజనం ఇవ్వకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

' మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి '



నవతెలంగాణ -బాలానగర్

మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారికి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులు గుర్తించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను జూలై 5 తారీకు లోపు ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే జులై 6 తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు. దీప్లా నాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భీమ్లా నాయక్ గ్రామపంచాయతీ కార్మికులు లింగమ్మ, నీలమ్మ, బాలకృష్ణమ్మ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



రాజాపూర్ : గుండెడ్ గ్రామం నుండి చోక్కంపేట్ గ్రామం వరకు 8.5 కిలోమీటర్ వరకు రోడ్డు మరమ్మతులు కొరకు గౌరవ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అడిగిన వెంటనే 1.50 లక్షలు మంజూరు చేసి రోడ్డు మరమ్మతులు అతివేగంగా పనులు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ మరియు అభిమన్యు యువసేన సభ్యులు మంచాల కృష్ణయ్య అన్నారు. చోక్కంపేట్ గ్రామ సర్పంచ్ మరియు అభిమన్యు యువసేన సభ్యులు మంచాల కృష్ణయ్య విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన పథకాలు ప్రజలకు ఎంతో అండగా ఉందన్నారు. రాబోయే ఎన్నికలలో గౌరవ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు.

అంగన్వాడీలపై నిర్బంధం ఆపకపోతే సీడీపీఓ ఆఫీసులు ముట్టడి : సీఐటీయూ

మహబూబ్ నగర్ : రాష్ట్రవ్యాప్తంగా జీప్ జాతలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర జీప్ జాత కార్యక్రమానికి హాజరైన టీచర్స్ హెల్పర్స్ కు మెమోలిస్తామని, సస్పెండ్ చేస్తామని మీటింగ్లకు వెళ్ళరాదని ,యూనియన్ లో ఉండరాదని ,రకరకాల పద్ధతుల్లో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లపైన నిర్బంధాలకు పాల్పడుతున్న సూపర్వైజర్లు సిడిపిఓలు వేధింపులు మానుకోకపోతే సీడీపీఓ ఆఫీస్ లను ముట్టడి చేస్తామని సీఐటీయు రాష్ట్ర నాయకులు కె. గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో జిల్లా అధికారులను హెచ్చరించారు. గురువారం జీపు జాత సభ 6 గంటలకు టౌన్ హాల్ దగ్గర జరిగిందని , విధులు ముగించుకొని మహబూబ్నగర్లో టౌన్ హాల్లో టీచర్లు హెల్పర్లు హాజరైనరని ,విధులు అయిపోయిన తర్వాత కూడా వీడియో కాల్ చేసి లొకేషన్ లు పెట్టాలని, మీరు ఎక్కడున్నారో చెప్పాలని. మీటింగుకు వెళ్లినచో సస్పెండ్ చేస్తామని భయబ్రాంతులకు గురి చేస్తున్న సూపర్వైజర్లు సీడీపీఓలు తమ వైఖరి మార్చుకోవాలన్నారు. వారికి కూడా సంఘాలు ఉన్నాయి కదా సంఘాల్లో ఉండరాదని మీటింగ్లకు వెళ్ళరాదని చెప్పే హక్కు వీరికి ఎక్కడిదని వారు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 16 నుంచి అనేక జిల్లాలు తిరుగుతూ అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని,ఐసిడిఎస్ ను రక్షించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరించాలని ఆలోచన ఉపసంహరించుకోవాలని ప్రచారం చేస్తూ మహబూబ్‌నగర్ కు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలోనే ఈ రకంగా జాతకు అడ్డంకులు సృష్టించడం, అ ప్రజాస్వామిక పద్ధతుల్లో వేధింపులకు పాల్పడుతున్న అధికారులు ,వారి వైఖరి మార్చుకోవాలని తెలిపారు. ఇప్పటికే కొందరు అధికారులు అంగన్వాడి హెల్పర్లతో సొంత ఇంటి పనులు చేయించుకోవడం, సెలవులు వస్తే వారి వెంటనే ఉండి వారి పెళ్లిళ్లలో ఇండ్లలో వెట్టి పనులు చేయించుకుంటున్న వారు ఉన్నారని ,ఈ విషయాన్ని వారు గమనించాలని వారు హితవు పలికారు. ప్రజాస్వామ్య బద్ధంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పని ఒత్తిడి తగ్గించాలన్నారు.ఐసిడిఎస్ ను రక్షించాలని ,బడ్జెట్ పెంచాలని పోరాటం చేస్తున్న అంగన్వాడీ టీచర్లను ఈ రకమైన వేధింపులకు పాల్పడము సమంజసం కాదని, వేధింపులకు పాల్పడే అధికారుల పైన సిఐటియుగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు .ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి



అచ్చంపేట : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధి లోని బక్క లింగాయ పల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా రాము,ఉపాధ్యక్షునిగా లాలూ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన కార్యకర్తలను పార్టీ గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామనాథం , మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనువాసులు, నాయకులు అంతటి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దశరథం, బాబా, తదితరులు ఉన్నారు.

వేణుగోపాల్ రెడ్డికి ఘన నివాళి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బుధవారం పాండిచ్చేరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన మేడ్చల్ జిల్లా మాస్ మీడియా అధికారి దివంగత వేణుగోపాల్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర సంతాపం తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న వేణుగోపాల్ రెడ్డి ఇంటికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేణుగోపాల్ రెడ్డి మృతదేహం చూసి మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. ఇదే ప్రమాదంలో గాయపడిన వేణుగోపాల్ రెడ్డి భార్య సరితను పరామర్శించి...తీవ్రంగా గాయపడి పాండిచ్చేరిలో చికిత్స పొందుతున్న వారి చిన్న కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. వేణుగోపాల్ రెడ్డి మరణం తనను ఎంతగానో కలిసి వేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ప్రమాదంలో గాయపడిన ఆయన భార్య, కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మేడ్చల్ వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా మాస్ మీడియా అధికారిగా పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి గతంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సమయంలో తనదైన ముద్ర వేశారని... ఆయన సేవలు వెలకట్టలేనివని మంత్రి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి కూడా వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సిబ్బంది లేక.. పశువైద్యశాల వెలవెల

- మండలానికి ముగ్గురే ముగ్గురు
- కాంట్రాక్టు ఉద్యోగులను తొలగింపు
- వైద్యం అందగా మూగజీవాల వెలవిల



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీల గాను మూడు సబ్ సెంటర్లు ఉన్నాయి. ఉడిత్యాల పెద్ద రేవెల్లి సెంటర్లు ఉన్నాయి. పశువులు గర్భాధారణ కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గొర్ల కాపరులకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయగా వైద్యం లేక రైతులు తానే మెడికల్ షాపులలో మందులు తెచ్చి గొర్రెలకు తాగిస్తున్నారు. సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వై కాంట్రాక్ట్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడంతో ఫోన్ సమాచారంతో పశువులకు వైద్యం చేయాల్సి వస్తుందని పశువైద్యాధికారి రఘురాం తెలిపారు. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నప్పుడు ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఫోన్ సమాచారం ద్వారా పంపేవారమని తెలిపారు. నేడు వారు విధుల్లో లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

సరిపోను సిబ్బంది లేకపోవడంతో మూగజీవాలకు వైద్యమందట మృత్యువాత పడుతున్నాయని రైతన్నలు తెలిపారు. పశువులు గర్భాధారణ కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గొర్ల కాపరులకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయగా వైద్యం లేక రైతులు తానే మెడికల్ షాపులలో మందులు తెచ్చి గొర్రెలకు తాగిస్తున్నారు.

సిబ్బంది కొరత ఉన్నది.



బాలానగర్ మండలంలో 37 గ్రామ పంచాయతీల గాను ముగ్గురమే సిబ్బంది ఉన్నట్లు మూగజీవాలకు సరైన వైద్యం అందించలేకపోతున్నాం. శుక్రవారం నవ తెలంగాణతో పశు వైద్యాధికారి మండల వైద్యాధికారి రఘురాం మాట్లాడుతూ కాంట్రాక్టుతో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడంతో ఫోన్ సమాచారం మేరకు పశువులకు వైద్యం అందిస్తున్నామని వైద్యాధికారి తెలిపారు. పశుసంచార వైద్యశాల సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే అత్యవసర సేవలు చేస్తున్నారు. మండలంలో సిబ్బంది కొరత ఉన్నదని ప్రతి మండల సర్వసభ్య సమావేశంలో మూగజీవాల గురించి ఉద్యోగుల గురించి మండల ప్రజాప్రతినిధులకు సమాచారం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

పశు వైద్యాధికారి మండల వైద్యాధికారి రఘురాం

రేషన్ కార్డు లేకపోతే గృహలక్ష్మి పథకం వర్తించదా...?

అచ్చంపేట : పేదలు ఇంటి స్థలం కలిగి ఉండి ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణం చేసుకోలేని పేదలకు సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశా పెట్టింది. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు మూడు విడతలుగా మంజూరు చేయడానికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చింది. బుధవారం ఇంటి నిర్మాణం మార్గదర్శకాలు ప్రభుత్వం జారీ చేసింది. 59 జీవో కింద లబ్ధి పొందిన, ఇప్పటికే ఇల్లు స్లాబ్ వేసి ఉంటే వారికి గృహలక్ష్మి పథకం వర్తించదు. ప్రతి నియోజకవర్గంలో 20శాతం ఎస్సీలు, ఎస్టీలు 10శాతం , బీసీ, మైనార్టీలు 50శాతం ఉండాలి. అంటూ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అయితే రేషన్ కార్డు లేని కుటుంబాలు కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయి.... రేషన్ కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మి పథకం వర్తించదా అంటూ రేషన్ కార్డు లేని లబ్దిదారులు, అర్హత ఉన్నవారు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం గత 8 ఏళ్లుగా ఆశించిన స్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ కార్డ్స్ (రేషన్ కార్డులు) ఇవ్వలేదు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య 5000 పైగా కుటుంబాలు ఉన్నాయి. తల్లిదండ్రితో కలిసి ఉన్నప్పుడు పెళ్లిళ్లు చేసుకున్నారు. తల్లిదండ్రులతో ఉన్న రేషన్ కార్డులో వాళ్ళ పేర్లు ఉన్నాయి. పెళ్లిలు చేసుకొని 10 ఏళ్లు గడుస్తున్నప్పటికీ తల్లిదండ్రులతో విడిపోయి వారి భార్య పిల్లలతో విడిగా జీవితాలు గడుపుతున్న కుటుంబాలు ఒక్కో నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఉన్నారు. ప్రత్యేక వీరికంటూ ప్రత్యేకంగా రేషన్ కార్డులు లేవు ఇలాంటి వారి పరిస్థితి ఏంటి అని కొందరు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా కొన్ని కుటుంబాలలో అనారోగ్యంతో, ప్రమాదంలో భార్య చనిపోయింది. కరోనా వైరస్ కారణంగా చాలా కుటుంబాలలో భార్యలను పోగొట్టుకున్న వారు ఉన్నారు. భర్త పిల్లలు పోషిస్తూ జీవనం గడుపుతున్నారు . గృహలక్ష్మి పథకం వర్తించదా....? కొందరు ఆందోళన చెందుతున్నారు.

ఇది మార్గదర్శకాలు

- -గృహలక్ష్మి పథకం మహిళ పేరుమీద మంజూరు చేస్తారు.
- -తప్పనిసరిగా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి.
- -రెండు గదుల ఆర్‌సిసి ఇంటి నిర్మాణానికి వర్తిస్తుంది.
- -ఇంటి డిజైన్ నిర్మాణం లబ్ధిదారుని ఇష్టం
- -లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి స్థలం ఉండాలి.
- -కచ్చితంగా స్థానికుడై ఉండాలి.

అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలి



ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలి. జారీచేసిన మార్గ దర్శకాలను ఉన్నతాధికారులు మరొకసారి ఆలోచన చేయాలి.

ఎస్ మల్లేష్, సీపీఐ(ఎం)
మండల కార్యదర్శి అచ్చంపేట.

ప్రభుత్వం మెడికల్ కాలేజ్ సీట్లు రద్దు చేసిన ఎన్ఎంసి

- సౌకర్యాలు చూపించి దరఖాస్తు చేసుకోవాలని సూచన



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లను రద్దు చేసిన నేషనల్ మెడికల్ కమిషన్. గురువారం ఎన్ఎంసి సభ్యులు మెడికల్ కాలేజీని తనిఖీ చేసి సరైన సౌకర్యాలు లేవని నిర్ధారించుకొని ఈ సంవత్సరం మెడికల్ కౌన్సిల్ కేటాయించిన 150 మెడికల్ సీట్లు రద్దు చేసినట్లు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 లో మొట్టమొదటి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మహబూబ్ నగర్ లోని ప్రభుత్వం ప్రారంభించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే వివక్ష చూపిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సీట్ల రద్దు ఒక్క ఎదురు దెబ్బ లాంటిదని అందరూ చర్చించుకుంటున్నారు. ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న కళాశాలలో సీసీ కెమెరాలు, సరైన టీచింగ్ ఫ్యాకల్టీ, కనీస సదుపాయాలు లేవని ఎన్ఎంసి భావించినట్లు తెలుస్తుంది. ఈ ఏడాదియ కౌన్సిలింగ్ ఇంకా రెండు నెలలు గడువు ఉన్నందున సౌకర్యాలు కల్పించి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మెడికల్ అధికారులను ఆదేశించింది. గురువారం రాత్రి తిరిగి దరఖాస్తు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలుఇవ్వాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు డబుల్ బెడ్ రూము ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ఉపాధ్యక్షులు వి హన్మంతు డిమాండ్ చేశారు శుక్రవారం మాహబూబ్ నగర్ మండలం మచన్ పల్లి రామచంద్ర పూర్ గ్రామాలల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్న వారికి నిర్మాణ ఖర్చులను మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి ఇవ్వాలని నిర్మాణం పూర్తైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటి అమలను ఆచరణలో అటుకెక్కిచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటి స్థలం కోసం వేలాది మంది ఎదురు చూస్తజన్నారని అన్నారు. ఇండ్లు కట్టుకోవాలని ఎంతో ఆశతో వున్నారని తెలిపారు. ఇప్పటికైనా పేదలకు ఇండ్ల స్థలం ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష్యల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి నిర్మాణ ఖర్చులకు మూడు లక్షల 5 లక్షల పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పైన జూన్ 27న మహబూబ్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దున్న ఖాదర్ ఈశ్వరమ్మ వెంకటయ్య వెంకటమ్మ రాములు తిరుపతమ్మ యాదమ్మ బెల్లం నాగమ్మ బంధప్ప లక్ష్మి బీమమ్మ పార్వతమ్మ సుమిత్ర కృష్ణమ్మ మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం 24 జూన్ 2023

పాఠశాలలకు ట్యాబ్స్ అందజేత



ఊట్కూర్ : మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు టాబ్స్ అందజేశారు. పాఠశాలలో వివిధ సేవలను సులభతరం చేయడంలో భాగంగా మండలంలోని పాఠశాలలకు మొత్తం 44 టాబ్స్ అందించారు. పాఠశాలకు సంబంధించిన అన్ని సమాచారాలను ఇకపై ఉపాధ్యాయులు ట్యాబ్స్ ద్వారానే పంపించవలసి ఉంటుంది. విద్యా ర్థుల ప్రవేశాలు, హాజరు, ఫార్మ్ టివ్, సమ్మేటివ్ పరీక్షల వివరాలు, యు డైస్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో సమయానికే ఉపాధ్యాయులు విద్యాశాఖకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సేక్టోరియల్ అధికారి నాగార్జునరెడ్డి, ఎంఐఎస్ సరస్వతి,ప్రధానోపాధ్యాయులు యం లక్ష్మారెడ్డి, శివకుమార్, గోపాల కృష్ణ, సునంద, జగదీష్, హిదయత్, ఫజల్, ఉపాధ్యాయులు, నర్సింహు లు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, తఖీ, సలాం తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. జయలక్ష్మి

నవతెలంగాణ - వనపర్తి /జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర జాత ఆయా జిల్లాలు తిరుగుతూ శుక్రవారం వనపర్తి జిల్లాకు చేరుకున్నది. రాష్ట్ర జాతకు జిల్లా సీఐటీయూ అంగన్వాడీ నాయకులు జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర ఘనంగా స్వాగతం పలికారు. మర్రికుంట దగ్గర ధర్నా చౌక్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీలను ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 45 సమావేశం తీర్మానం ప్రకారం కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్వాడీ వ్యవస్థను రద్దుచేసి కొత్తగా డిగ్రీలు చదివిన ఇంగ్లీష్ మీడియం వారికి టీచర్లుగా తీసుకొని ఉన్న ఉపాధిని తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని దీనిని నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై పనిభారం తీవ్రంగా పెరిగిందని, ఐసిడిఎస్ కు సంబంధం లేని అనేక విధులను చేయిస్తున్నారన్నారు. ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు సంబంధం లేని బిఎల్ఓ డ్యూటీలను బిఎల్ఓ విధుల నిబంధనల ప్రకారం చదువుకున్న మహిళలకు ఎవరికైనా ఇవ్వాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ,యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ వనపర్తి జిల్లాలో పెండింగ్లో ఉన్న టీఏ, డీఏలు రూము అద్దెలు, పెరిగిన రూంలో పట్టణానికి 6000, గ్రామాలకు 2000ల చొప్పున చెల్లించాలని, పాత బకాయి పాల బిల్లులు ఒక సంవత్సరం పాటు చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని, వివిధ రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని ఆ విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని డిమాండ్ చేశారు. ఈసభలో వనపర్తి జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు 500 మంది పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఎన్. రాములు, మద్దిలేటి, యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షులు కవిత, యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయ ణమ్మ వనపర్తి ప్రా జెక్టు అధ్యక్షులు జి జ్యోతి, కార్యదర్శి సుమతి, ఆత్మకూరు ప్రాజెక్టు నాయకులు వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ జిల్లా కోశాధికారి రాధా, పెబ్బేరు ప్రాజెక్టు నాయకులు శాంతా బాయి, అలివేల, వనపర్తి నాయకులు విజయలక్ష్మి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ. జయలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా



గద్వాలలో..

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరి ష్కారం కోరుతూ ఈ నెల 16 నుంచి జీపుజాత అదిలాబాదులో ప్రారంభమై శుక్రవారం గద్వాల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా వాల్మీకి కమిటీ హాల్‌లో జరిగిన సభలో జీపుజాతను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదని వాపోయారు. బడ్జెట్ తగ్గించడం వల్ల ఐసీడీఎస్‌సేవలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యన్నారు. పక్క భవనాలు, పోషకాహారం సెంటర్ అద్దెలు, మెస్ చార్జీలు, ఖాళీ పోస్టులు తదితర సమస్యలు పరిష్కరిం చలేదన్నారు. కనీస వేతనం, ఈఎస్ఐ , పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసినప్పటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్‌వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాట్యువిటీకీ అర్హులని తెలిపిన ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపై స్పందన లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయ కుండా పని భారం పెంచుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ , నర్మద, నరసమ్మ , అధ్యక్షురాలు మద్దమ్మ , మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి పుష్ప , మోహన, దేవి , రేణుక , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిలో..

ఉచిత న్యాయ సేవలు, రక్షణ కార్యాలయం ప్రారంభం



వనపర్తి : వనపర్తి న్యాయస్థానం సముదాయ భవనంలో ఉచిత న్యాయ సేవల రక్షణ కార్యాలయాన్ని రాష్ట్ర ముఖ్యప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని 177 టీ ఎల్ ఎస్ ఏ జిల్లా న్యాయ సాధానాలతో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన సముదాయంలో ప్రత్యేకం వర్చ్యువల్ కార్యక్రమంతో వీక్షించేందుకు వీలుగా వసతులు వర్చ్యువల్ నో కల్పించారు. ఈ సందర్భంగా డెక్ష్వెల్ భూయన్, జస్టిస్ నవీన్ రావు మాట్లాడుతూ మొదటి విడత ఫిబ్రవరి లో రాష్ట్రంలో 16 ఉచిత న్యాయ సేవలు రక్షణ కార్యాలయాలను ప్రారంభించారు. మరో 17 కార్యాల యాలను శుక్రవారం వర్చ్యువల్గా ప్రారంభించుకున్నామన్నారు. ఈ విధాన ంలో ప్రత్యేకంగా ఒక్కొక్క కోర్టుకు ముగ్గురు న్యాయవాదులను ఏర్పాటు చేసి డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు అందిస్తారన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయవాధ సంస్థ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్, నవీన్ రావు, జిల్లా కోర్టుల పోర్ట్పోష న్యాయమూర్తి నందా వర్చువల్ ప్రోగ్రాంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత, కార్యదర్శి వి. రజని, డీ ఎల్ ఎస్ ఏ సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు జానకి, కుమారస్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సి. మోహన్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను శుక్రవారం అమరచింత పట్టణంలోని డీఎంఆర్ఎం పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా, స్కూల్ కాంప్లెక్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో డీఎంఆర్ఎం ప్రధానోపాధ్యాయులు సి. బాలస్వామి, ఉపాధ్యాయురాలు ఎం అరుణ, కొంకన్ వానీపల్లి ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు కోట్ల కృష్ణయ్య ,ఉపాధ్యాయులు హరితను మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బలరాముడు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ సింగ్ మాట్లాడుతూ విద్య ద్వారానే వ్యవస్థ మారుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక రంగాలలో నైపుణ్యం సాధిస్తున్నారని విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో చదివి చదువు పట్ల ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ కలాం పాషా, సీఆర్పి సామి, ఉపాధ్యాయులు రమేష్ ,కిరణ్, రాకేష్ ,బాల్ కుమార్ ,శ్రావణి, సిద్దిక్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు



వీపనగండ్ల : మండలలోని పుల్గర్ చర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ సాగుపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పామాయిల్ సాగు రాయితీపై సబ్సిడీ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీపై ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు కోసం దరఖాస్తు చేసుకునే రైతులు అప్లికేషన్ ఫారం రైతు పట్టాదారు పుస్తకం, కార్డు బ్యాంక్ అకౌంట్ రైతు ఫొటోలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి, ఏఈఓ మోహన్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేడు కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు శిక్షణ

వీపనగండ్ల : మదనాపురంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం జాతీయ ఉద్యాన పంటల సంస్థ పథకాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యాన పంటల సాగు రైతులు ఆదాయం రెట్టింపు అంశంలపై శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేషనల్ ఆర్టికల్చర్ బోర్డ్ హైదరాబాద్ వారు పండ్ల తోటలు పూల తోటలు తదితర ఉద్యాన పంటల సాగు చేసే రైతులకు పాలీ హౌస్ లో సాగు చేయాలని రైతులకు, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలనుకునే రైతులకు, పండ్లు కూరగాయలు ఎగుమతి చేయాలనుకునే రైతులకు, ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమల ఏర్పాటు చేసే వ్యాపారవేతలకు, కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ బి ద్వారా వచ్చే పథకాలు,ఉద్యాన పంటల సాగులో మెలుకువలను వివరించనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో రైతులకు భోజనం వసతి కల్పించడం జరుగుతుందని, ఆసక్తి గల రైతులు కృషి విజ్ఞాన కేంద్రానికి మదనాపురంకు 10 గంటల వరకు హాజరుకావాలని కోరారు.

కారు ఢీకొట్టడంతో మహిళ మృతి

పెద్దకొత్తపల్లి : కారు అతివేగంగా.. అజాగ్రత్తగా నడపడంతో కారు మహిళను ఢీ కొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని, ఒకరికి తీవ్రంగా గాయాలయ్యాయని ఎస్సై రాజు యాదవ్ తెలిపారు. గురువారంరాత్రి 8:15గంటల ప్రాంతంలో మండలంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన గణమోని శేషమ్మ, వయసు(41) తన కుమారుడు భాను ప్రకాష్ తో కలిసి హైదరాబాద్ వెళ్లి తిరిగి రాత్రి కల్వకోల్ గ్రామంలో దిగి బస్టాండ్ దగ్గర వాళ్ల తమ్మునితో మాట్లాడుతుండగా కొల్లాపూర్ వైపు వెళుతున్న కార్ నం. టీఎస్ 31 జి 2222 నెంబర్ గల కారు మద్యం తాగిన హన్మంతు నాయక్, గోపి నాయక్ , డ్రైవర్ శంకర్ కారు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూశేషమ్మకు, దగ్గరలో నిలబడి ఉన్న సురేష్‌గౌడ్‌లకు ఢీ కొనగా శేషమ్మ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందిందని, సురేష్ గౌడ్‌కు ఎడమ కాలుకు బలమైన గాయాలయ్యాయని ఎస్సై తెలిపారు. శేషమ్మకి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారని, భర్త బాలపీరు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



కల్వర్టు పనులు ప్రారంభం



వీపనగండ్ల : మండలంలోని వీపనగండ్ల గోవర్ధనగిరి మధ్యలో ఉన్న గోపాల్ దిన్నె రిజర్వాయర్ అలుగు నీరు వచ్చే పైపు కల్వర్టు పనులను శుక్రవారం ఎంపీపీ కమలేశ్వర తో పాటు సర్పంచ్ నరసింహారెడ్డి పంచాయతీరాజ్ ఏఈ విద్యాసాగర్‌రెడ్డితో పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉండే ఈ పైపు కల్వర్టు పాత పైపులను తొలగించి కొత్త పైపులు వేసేందుకు చర్యలు చేపట్టారు.

పెద్ది బాలరాజుకు నివాళి



వీపనగండ్ల : మండలంలోని తుంకుంట గ్రామానికి చెందిన పెద్ది బాలరాజు జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎంసీ చైర్మన్ శుక్రవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తూంకుంట గ్రామానికి చేరుకొని మృతదేహానికి మాజీ మంత్రి జూపల్లి పూలమాలవేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని ఇస్తూ భరోసా కల్పించారు. ఆయన వెంబడి సంఘ సేవకులు మదన్ మోహన్ రావు , గ్రామస్తులు తిరుపతయ్య , రామానుగౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొత్తకోట : కొత్తకోట ఎస్సీ కాలనీకి చెందిన పీ.ఎస్తేర్ రాణి (28) కొంతకాలంనుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న "జె.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బాధితకుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటిక) నిమిత్తం రెండు వేల ఐదు వందలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు జె. భక్తరాజు, జె.మహిమ రాజు, జె.సతీష్ రాజు, కాలనీ యువకులు చంద్రమోహన్, విజయ్,సతీష్, దిలీప్, చిన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బార్



ఆత్మకూరు : ఇండ్లు , ఇండ్ల స్థలాలు, పింఛన్లు , గృహలక్ష్మి పథకం కొరకు కదిలిన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం.డీ జబ్బార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపురం మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రజాసంఘాల పోరాట వేదిక, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ప్రజానాట్యమండలి . యువజన సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మండల మొత్తం సర్వే నిర్వహించి లబ్ధిదారులకు దరఖాస్తులు తీసుకొని ర్యాలీగా తాహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య రాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎండీ జబ్బార్ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు, మాట్లాడారు. మండలంలో అనేక గ్రామాలలో పేదలంతా ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండలంలో చాలా గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటిని ఇళ్ల స్థలాల కొరకు పేదలకు ఇవ్వాలని, మదనపురంలో ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని, తిరునాయపల్లి అన్ని గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ధరల దృశ్య ఐదు లక్షల ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తాహసీల్దార్ నరేందర్, ఎంపీడీవోలకు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాములు, చెన్నయ్య వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చిరంజీవి ,ప్రసాద్, సీఐటీయూ నాయకులు విష్ణు, సత్యన్న, మనీ వర్ధన్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో మండల తాహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ .పట్టణంలో దుంపయ్ కుంటలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఐచ్చి రెగ్యులరైజ్ చేయాలని, అలాగే డబ్బులు బెడ్ రూము లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు గృహ లక్ష్మి పథకానికి ప్రస్తుత ధరల దృశ్య 5 లక్షలకు పెంచి అర్హులైన పేదలకు ఇవ్వాలని, దళిత బంధు ,బీసీ బందు అర్హులైన వారికి ఇవ్వాలని ,అలాగే పింఛన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని, ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తాహసీల్దార్ సెలువులో ఉండటంతో డిప్యూటీ తాహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్డీఓమంగళవారం స్థలాలను పరిశీలిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమర చింత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీపీఎం పార్టీ కార్య దర్శి జీఎస్ గోపి, సీఐటీ యూ జిల్లా సహాయ కార్య దర్శి ఆర్ ఎస్ రమేష్, వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, బీడీ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్న ,ఐద్వా జిల్లా నాయకులు అనంతమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు కురుమూర్తి ,అరుణ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవ, ప్రజా సంఘాల గుడిసె పోరాట సంఘ నాయకులు బీ. విష్ణు, అంజి ,నందిమల్ల నాయకులు రవి ,ఆంజనేయులు, పామిరెడ్డిపల్లె నాయకులు మోహన్, రాజు, శంకర్, కొంకన్ వని పల్లి నాయకులు మహేష్ ,సిఐటియు నాయకులు రవి ,సాం సన్, రమేష్ ,కెవిపిఎస్ నాయకులు విజయ్ ,డివైఎఫ్ఐ నాయకులు చందు, అంజి , ఎస్ఎఫ్ఐ నాయకులు చందు ,గుడిసె పోరాట నాయకురాలు చిట్టెమ్మ, మెర్లిన్ ,ఏలియా, మాణిక్యం, అంజి, కురుమన్న, రాజు, రాధా, లక్ష్మి తో పాటు దాదాపు 300 మంది ప్రజలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఐక్య పోరాట సంఘం ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామా లలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలపై తాహసీల్దార్ పాండు నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యద ర్శులు కృష్ణయ్య , మహబూబ్బాషా , నాయకులు రామచంద్రయ్య గౌడ్ , వెంకట స్వామి, రాములు, సీఐటీయూ నాయకులు రాముడు , రామన్‌గౌడ్ , రంగస్వామి , వెంకటేశ్వరగౌడ్ , వ్యవసాయ సంఘం ,నాయకులు సంగినేనిపల్లి, సర్పంచ్ ఆర్ మౌలాలి, నాయకులు ఆశన్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య గౌడ్, బాల గౌడ్ ఆ సంఘాల నాయకులు శేఖర్ రెడ్డి నవీన్ రామకృష్ణ ముత్యాలు తిరుపతయ్య శాంతమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



వనవాసీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల వితరణ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

వనవాసీ సేవా ప్రకల్ప ఆధ్వర్యంలో ఉచితంగా వసతితో పాటు విద్యనభ్యసిస్తున్న ఆదీవాసి, చెంచు బాలురకు నోటు పుస్తకాలు, పెన్నులు వితరణ చేసినట్లు వనవాసీ సేవా ప్రకల్ప సహా ప్రధానాచార్యులు మంతటి కాంత్రి కుమార్ శుక్రవారం తెలిపారు. అచ్చంపేట వాసి మనోహర్ రెడ్డి,అరుణ దంపతుల కుమారుడు ప్రదీప్ రెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పాఠశాల కోశాధికారి కోట భాస్కర్ అధ్యక్షతన ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బంధం బాల్ నారాయణ, మిర్యాల సుధాకరయ్య కోట భాస్కర్, గార్లపాటి పాండు రంగం, నంద కిషోర్, కట్టా ప్రభాకర్ రెడ్డి, పర్వతాపురం మాధవి, కేతేపల్లి వెంకటేష్,పెద్ది ఉమా రాణి, ఇందిరమ్మ, క్రాంతి కుమార్, లావణ్య, గౌసియా, స్వప్న, మాధవి, ఉదయ కుమారి, కృష్ణవేణిలు పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

దశాబ్ది ఉత్సవాల నిధులలో చేతివాటం ...?

నవ తెలంగాణ- అచ్చంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం జూన్ 2 నుంచి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేసిన సంక్షేమ పథకాల పైన ఒక్కో రోజు ఒక్కో శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తూ దశాబ్ద ఉత్సవాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ లోని జనాభా ప్రాతిపదికన ప్రభుత్వము నిధులు కేటాయించడం జరిగింది. నిధులు పంపిణీ ఆర్డిఓ , తాసిల్దార్లు నిర్వహించారు. నిధులను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయవలసి ఉండగా 4, 5 గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చి... మిగితా గ్రామ పంచా యతీలకు నిధులు ఇవ్వలేదని తెలుస్తుంది. దశాబ్ది ఉత్సవాలలో కేటాయించిన నిధులను అధికారులు చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏయే గ్రామపంచాయతీకి ఎన్ని నిధులు ఇచ్చారు. అనే విషయాన్ని ఆయా గ్రామ పంచాయతీల నోటీస్ నోటీస్ బోర్డ్ లో వివరాలు పెట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. కొందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మాకు నిధులు కేటాయించలేదని బహిర్గతంగా చెబుతున్నారు. దశాబ్ది ఉత్సవాల ఖర్చుపై ఉన్నతాధికారులు విచారణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాల మహానాడు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



నవతెలంగాణ- వంగూరు

తెలంగాణ మాల మహానాడు జేఏసీ కో కన్వీనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు గోరటి కొండల్ దొడ్డి సైదులు పిల్లి నారాయణ రామస్వామి ఆధ్వర్యంలో వంగూరు మండల కేంద్రంలో మాల మహానాడు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఎర్ర జలంధర్ ఉపాధ్యక్షులు సల్వాది అశోక్ గౌరవాధ్యక్షుడు లక్ష్మణ్ బాబు సలహాదారులు విష్ణు కోశాధికారి ఆనందు అధికార ప్రతినిధి దొడ్డి మల్లేష్ ప్రచార కార్యదర్శి ఆంజనేయులు కార్యదర్శి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి మాలలను ఆర్థికంగా రాజకీయంగా అవకాశాలు కల్పించాలని వారు కోరారు. మరియు దళిత బంధు ప్రతి ఒక్క దళిత కుటుంబానికి అందజేయాలని వారు కోరారు.

ప్రతి ఒక్కరైతు పనిముట్లు ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ - వంగూరు

మహిళా సమైక్య ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లు డాక్టర్ అద్దెకు లభించునని ఏబీఎస్ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వంగూరు మండల కేంద్రంలో ఏ గ్రామ పంచాయితీ వారు అయిన అద్దెకు తీసుకపో వచ్చున్నారు. అందరికంటే మహిళా సమైక్య ఆధ్వర్యంలో అతి తక్కువ ధరలకు అందుబాటులో ట్రాక్టర్, నాగళ్ళు, వీల్స్ , డిస్కులు అన్ని రకాల పనిముట్లు లభించును కావున ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోగలరని వారు కోరారు. ఫోన్ నెంబర్లు 8790990695,8790990729 సంప్రదించాలని కోరారు.

రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో పలు కళాశాలలు తిరిగి రాజీవ్ గాంధీకి కాంపిటీషన్ గురించి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేలుకొల్పే దిశగా కాంపిటీషన్లో లో ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొని బహుమతులు పొందగలరు. 7661899899 పై నంబర్ పై మిస్డ్ కల్ ఇచ్చి రిఫరల్ కోడ్ నాగం అని టైప్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి,నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమాజిపేట్ పాండు, తెలకపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ రావు ,కౌన్సిలర్ తీగల సురేంద్ర,ఎండీ నిజాముద్దీన్, భీముడు, సత్యం,మద్దెల చంటి అహ్మద్ పాషా, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

నవతెలంగాణ -అచ్చంపేట రూరల్



అచ్చంపేట మండలంలోని ప్రాథ మిక పాఠశాల లింగోటం పాఠశా లలోని రికార్డులను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, అకాడమిక్ మాని టరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ పరిశీలించారు. మన ఊరు మనబడి పనులను పరిశీలించి ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు చేసే అన్ని రికార్డులు సరైన విధంగా పెట్టుకోవాలని తెలిపారు.మన ఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ లు సూచనలు చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య నాణ్యమైన వసతులు ఉంటాయని తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు.

చేపలను అక్రమంగా లూటీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య శాఖ జిల్లా అధికారి డాక్టర్. లక్ష్మాపాకీ... గోవిందాయిపల్లి గ్రామంలో గల పెద్ద చెరువును మూడు రోజుల నుంచి చెరువులో ఉన్న మత్స్య సంపదను వేరే కులస్తులు లూటీ చేస్తున్న విషయం పై వినతి పత్రం అందజేసిన మత్స్యకారులు... చేపలను అక్రమంగా లూటీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రమోటర్ గొడుగు సహదేవుడు, జిల్లా చీఫ్ ప్రమోటర్ వాకిటి ఆంజనేయులు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రమోటర్ పెబ్బేటి నిరంజన్,నాగర్ కర్నూల్ జిల్లా ప్రమోటర్ సత్యం,శివ, కార్యదర్శి ఎద్దుల ఆంజనేయులు తాడూర్ మండల అధ్యక్షుడు జెట్టమోని శ్రీనివాస్, శంకర్, గోవిందాయిపల్లి చెరువు సొసైటీ అధ్యక్షుడు అంజి, వెంకటేష్, నరేష్ , పాపగల్ అధ్యక్షుడు వెంకటయ్య, నాగర్ కర్నూల్ మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి యనమోని తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పచ్చిమిర్చి @ 200



అచ్చంపేట : ఇప్పటికే నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగి సామాన్య ప్రజలు అవస్థలు , ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు పచ్చిమిర్చి కూరగాయల మార్కెట్లో కిలో 200 రూపాయలు పెరిగింది. సామాన్య ప్రజలు పచ్చిమిర్చిని కొనలేని దినవస్థలో ఉన్నారు. పచ్చిమిర్చి ధరలు సామాన్య ప్రజలను అడలెత్తిస్తున్నాయి. అచ్చంపేట కూరగాయల మార్కెట్లో పచ్చిమిర్చిని కిలో రెండు వందల రూపాయలకు విక్రయిస్తున్నారు. వేసవిలో రైతులు పచ్చిమిర్చి సాగు తక్కువ చేయడంతో పచ్చిమిర్చి ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. పచ్చిమిర్చి సాగు తగ్గడంతో మార్కెట్లో పచ్చిమిర్చికి డిమాండ్ పెరిగిందనీ అంటున్నారు. అదేవిధంగా స్థానికంగా పచ్చిమిర్చి లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావడంతో రవాణా ఖర్చులు ఉంటున్నాయని అందుకే పచ్చిమిర్చి కిలో 200 రూపాయలకు అమ్మిన గిట్టుబాటు కావడం లేదని చెప్తున్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి
- అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ - కందనూలు

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత గ్రాటిటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న అంగన్వాడీ రాష్ట్ర జీపు జాత నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ జాతకు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. అందులో భాగంగా అందులో భాగంగా 100శాతం ఉన్న బడ్జెట్ ను 60 శాతానికి తగ్గించి మొత్తంగా అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల వేతనాలు పెంచడం లేదు దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తే 2018లో టీచర్లకు 1500 హెల్పర్లకు 750 రూపాయలు మినీ వర్కర్లకు 1250 రూపాయలు కేంద్ర ప్రభుత్వం పెంచింది కానీ కేంద్రం వాటా తన బడ్జెట్ 40శాతం తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెప్తున్నారు బడ్జెట్ తగ్గింపు వల్ల మొత్తం ఐ సి డి ఎస్ సేవలకు అంతరాయం కలుగుతుంది పక్క భవనాలు లేక పోషకాహారం సెంటర్ అద్దెలు మెనూ చార్జీలు ఖాళీ పోస్టులు అన్ని సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం తీర్మానం చేసిందన్నారు. ఈ తీర్మానాన్ని 9 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని గుర్తుచేశారు. 2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాటిటీ అమలు చేయాలని తెలియజేసింది. అందులో భాగంగా ఐసిడిఎస్ పై అధిక పని భారం మోపి వారిని తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుంది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పట్ల అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు మెసమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ, చంద్రకళ ,సుచిత్ర, వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిలా రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ ,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే గీత, లక్ష్మీ పుష్ప వెంకటమ్మ సుగుణ, శారద, జానకి ,జ్యోతి, జయమ్మ, సువర్ణ ,సుగుణ, జానకి, కృష్ణవేణి, అలివేల ,భాగ్య ,మహేశ్వరి,పాల్గొన్నారు.



అనాధలకు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్ వైఫల్యం

నవతెలంగాణ- కందనూలు

23 జూన్ 2015లో అనాధలకు ఇచ్చిన హామీల మేరకు 8సం రాలు గడిచిన వారిని ఆదు కోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలము చెందింది అనాధలను ఆదుకుంటామని వారిని ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తామని కోళ్ళ శివ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాల్లో "అనాధల హరీ గోస దీక్ష" పేరుతో కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ ఆవరణంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కోళ్ళ శివ మాదిగ మాట్లాడు అనాధలకు కులమత బేధాలు లేకుండా స్మార్ట్ కార్డులు అందిస్తామని జీవితంలో వాళ్ళ ఎదిగే వరకు ప్రభుత్వమే అండగా ఉంటుందని ప్రత్యేకమైనటువంటి రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థ నిర్మిస్తామని విద్యా ఉద్యోగ రంగాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు ఇస్తామని సంవత్సరానికి 100 కోట్లు అనాధల సంక్షేమం కోసం కేటాయిస్తామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గుట విజయ్ మాట్లాడుతూ మంత్రివర్గ ఉప సంఘం అనాధల మీద ఇచ్చిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని వాటిలో డిమాండ్లను తుచ తప్పకుండా నెరవేర్చాలని అనాధలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తే రాజకీయంగా కేసీఆర్ కుటుంబాన్ని అనాధగా మారుస్తామని హెచ్చరించారు. నిరసన దీక్ష కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వనర్ బుక్కపురం మహేష్ మాదిగ పవన మాదిగ కొయ్యల వెంకటేష్ మాదిగ ,.లక్ష్మన్ మాదిగ, రామకృష్ణ మాదిగ ,అర్జున్ మాదిగ విజయ్ మాదిగ అంజి మాదిగ , జగదీష్ మాదిగ ,ప్రవీణ్ మాదిగ మరియు పరమేష్ మాదిగ అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

ఇళ్లస్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం

- స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత
- డిండి చింతపల్లిలో పేదలకు ఇళ్లస్థలాలివ్వాలి





కందనూలు : ఇండ్ల స్థలాలను ఇచ్చేవరకు పోరాడుతామని, నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం సందాయిపల్లి లో పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉన్నదని అన్నారు నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం కొన్ని గ్రామాలలో ఇండ్ల పట్టాలి ఇచ్చి మళ్లీ తీసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు అశోక్ వెంకటస్వామి చంద్రయ్య బాలస్వామి లక్ష్మమ్మ శాంత పాల్గొన్నారు

వంగూరు : వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో ఇళ్ల స్థలాలు లేని పిల్లల ఒదరికీ ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు రైతు సంఘం నాయకులు రాములు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాలస్వామి,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్ శుక్రవారం నాలుగవ రోజు దిండి చింతపల్లి గ్రామంలో పేదలందరితో కలిసి ఇళ్లస్థలాల భూమిని పరిశీలించి వెంటనే ఈ భూములను ఇళ్లస్థలాలు లేని పేదలందరికీ ఇవ్వాలని లేని పక్షంలో పేదలందరూ గుడిసెలు వేసుకొని ఇక్కడే ఉంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేటాయించిన ఈ భూమిలో ప్రభుత్వం రైతు వేదికలు ఫంక్షన్ హాల్ లో క్రీడా ప్రాంగణాలు లాంటి వాటికి కేటాయించడం పేదలకు తీరని అన్యాయం చేస్తుందని ఇళ్లస్థలాల కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోవడం దుర్మార్గమని అన్నారు . ఇండ్ల స్థలాల కోసం సేకరించిన ఈ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని అది పేదలకే చెందాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం జిల్లా స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి : డీపీఎం



నవ తెలంగాణ- కందనూలు

మహిళల ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందించే రుణ సదుపాయాలను మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ డిఆర్డిఏ డిపిఎం అరుణాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో బిజినపల్లి మండలం వట్టెం గ్రామానికి చెందిన శ్రీరామ మహిళా సంఘం, శ్రీ గణేష్ మహిళా సంఘల మహిళలకు ఒక్కో సంఘానికి జీవనోపాధి కల్పించేందుకు 4 లక్షల 50 వేల రూపాయల రుణాలను 9 లక్షల రూపాయల బ్యాంకు చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా అరుణా దేవి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలు కల్పిస్తుందని, ఇందులో భాగంగా హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా రెండు స్వయం సహాయక సంఘాలకు 9 లక్షల రూపాయల రుణ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, బ్యాంకు లింకేజీ క్రింద ఇచ్చిన రుణాలను సరైన విధంగా వినియోగించుకోవాని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన రుణాలు అందించడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే హెచ్డిఎఫ్సి రీజినల్ మేనేజర్ ఉపేందర్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, డిపిఎం సుధాకర్, ఏపీఎం రజిత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి యూపీఎస్‌లో అక్షరాభ్యాసం



నవ తెలంగాణ -వంగూర్

వంగూరు మండలంలోని తుమ్మలపల్లి యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, దాస్రు ,లక్ష్మి బాయి, మమత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దినకర్,వనపట్ల సుబ్బయ్య ఘన సన్మానం



నవ తెలంగాణ-కందనూలు

హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో భారత జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సభలలో పలువురిని సన్మానించారు. నాగర్ కర్నూలు జిల్లా కు చెందిన వెన్నెల సాహిత్య అకాడమీ, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులుగా పని చేస్తున్న ముచ్చర్ల దినకర్,వనపట్ల సుబ్బయ్యలు వారు చేస్తున్న సాహిత్య సేవలను గుర్తించారు. భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించి పురస్కారం అందచేశారు.ఈకార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్,గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీదర్,చరిత్ర పరిశోధకులు కుర్రా జితెందర్ బాబు ,కాంచనపల్లి,కోదాటి శ్రీను పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం



తెలకపల్లి : మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఉదయ్ కుమార్ బదిలీ కావడంతో శుక్రవారం మండల ఐకెపి, ఏపీఎం నిరంజన్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఉదయ్ కుమార్ బదిలీపై ముంబాయికి వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏపీఎం నిరంజన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్ చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రాజా కు పుష్పగుచ్ఛాలి ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నగేష్, ఏపీఎం నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, వివో ఏలు రజిత ,మల్లేష్, శివకుమార్ ,అధ్యక్షురాలు గాయత్రి ప్రేమలత శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ. 600 ఇవ్వాలి





పెంట్లవెల్లి : ఉపాధి కూలీలకు రోజు కూలి రూ. 600 రూపాయలివ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీలో పనిచేస్తున్నటువంటి కూలీల దగ్గరికి సీఐటీయూ ,కేవీపీఎస్ నాయకులు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని పని ప్రదేశంలో టెంటు సౌకర్యం నీడ సౌకర్యం కల్పించాలని ప్రథమ చికిత్స ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ ఆయన చేశారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనికి నిధులు తగ్గించిందన్నారు. ఈ మండల కేంద్రంలో తో పాటు మిగతా పది గ్రామాల్లో పనికి సంబంధించినటువంటి పే స్లిప్పులు వచ్చినవి కానీ అమౌంట్ మాత్రం రాలేదని ఆయన అన్నారు. గత సంవత్సరం చేసిన పని పెండింగ్ డబ్బులు ఇప్పటివరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు లేకుండా పనికి డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, కూలీలు అరుణ, దేవమ్మ, లక్ష్మి, ఈశ్వరమ్మ, నాగన్న, రమేష్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం తాడుర్ గ్రామంలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో సమావేశమై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ... రేపు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వరంగల్ డిక్లరేషన్ లోని అంశాలను ఉపాధి హామీ కూలీలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి మరియు స్థానిక ఎంపీటీసీ తిరుపతయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోగిలి మహేష్,ఇంచార్జి శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

దాబాలో అక్రమ మద్యం సీట్టింగులు నడిపిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ- కృష్ణ

రోడ్డు ప్రమాదాలను నివారణ కొరకు జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న దాబాలలో అక్రమ మద్యం సీట్టింగులు నడిపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దాబాల యజమానులకు నారాయణపేట జిల్లా అదనపు ఎస్పి నాగేంద్రుడు సూచించారు. శుక్రవారం జాతీయ రహదారి 167 పై మరికల్ నుండి కృష్ణ మండలం బార్డర్ వరకు రహదారి ఇరువైపులా ఉన్న దాబాలను డిఎస్పి కే సత్యనారాయణ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా డాబా యజమానులతో మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాలలో అక్రమ మద్యం సీట్టింగులు నిర్వహించడంతో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు,రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు, రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా పలు దాబాలను తనిఖీ చేసి దాబాల యజమానులు అక్రమ మద్యం సిట్టింగ్లు ఏర్పాటు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని దాబాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు గ్రామాల నుండి జాతీయ రహదారిని కలిపే రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్, వైట్ పెయింట్ వేయించారా లేదా అని తనిఖీ నిర్వహించి జాతీయ రహదారిని కలిపి రోడ్ల దగ్గర కచ్చితంగా స్పీడ్ బ్రేకర్లు వేయించి వాటికి వైట్ పెయింట్ వేయించి వాహనదారులు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాశించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రహదారిపై సైన్ బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు.అధికారులతో పాటు కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్ ఉన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శనివారం 24 జూన్ 2023

గ్రూప్-4 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

• అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సంబంధిత అధికారులతో గ్రూప్- 4 పరీక్షలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జులై 1న పేపర్ 1.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు,పేపర్(2) 2:30 నుంచి 5వరకు గ్రూప్ -4 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తెలిపారు. జిల్లాలో 7324 మంది అభ్యర్థులు 28 పరీక్ష కేంద్రాలలో పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నారాయణపేట, కోస్గి, మక్తల్‌లో సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. సెంటర్ల దగ్గర 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని పరీక్షల నిర్వహణ కోసం జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరిని అనుమతించవద్దన్ని సిబ్బంది సైతం నిబంధనల మేరకు వారి వద్ద ఉన్న వస్తువులను ప్రత్యేక గదిలో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మక్తల్ , కోస్గి రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మహిళా కానిస్టేబుల్స్‌ను నియమించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సూపరింటెండెంట్ జగదీష్, ఎస్టీఓ చారి, ఆర్టీవో వీరాస్వామి, డీఈఐఓ రియాజ్ హుస్సేన్, డీపీఆర్ఓ రషీద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి ..

స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓల పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్ లో 15 గ్రామ పంచాయతీలు ఎంపిక చేసి అట్టి గ్రామపంచాయతీలలో స్వచ్ఛ సర్వే క్షన్ గ్రామీణ కార్యక్రమాలు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తాహసీల్దార్ కార్యాలయం ముట్టడి



నారాయణపేటటౌన్ : పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని,ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజలు పెద్దఎత్తున దామరగిద్ద తాహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గోపాల్, కో కన్వీనర్ వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న నారాయణపేట జిల్లాలో ఒక్క డబుల్ బెడ్రూం మంజూరు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ప్రతి కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్, మహేష్, జోషి, శివకుమార్, సర్పంచ్ లాలప్ప, ప్రకాష్, అరుణ్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు రికవరీ చేయాలి : డీఆర్డీఏ పీడీ



ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనుల్లో జరిగిన అవకతలపై డబ్బులు రికవరీ చేయాలని మండల స్థాయి అధికారులకు గద్వాల జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఉమాదేవి సూచించారు. శుక్రవారంఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీల్లో భాగంగా వెలబడిన అవకతలపై విచారణ కొనసాగించారు. ఎంపీపీ బీసమ్మ అధ్యక్షతన అధికారుల సమక్షంలో కొనసాగింది. మండలంలోని 16 గ్రామపంచాయతీలో జరిగిన సమాజ తనిఖీల్లో భాగంగా మొత్తం రూ. 24694లు అవకతవకలు చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ప్రభాకర్‌రెడ్డి, ఏపీఓ శంకర్‌నాయక్ , స్థానిక ప్రజాప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వెండి పతకాల వితరణ

మరికల్ : 'పది'లో ఉతిర్ణత సాధించిన విద్యార్థులకు వెండి పతకాలు వితరణ చేశారు.శుక్రవారం మోడీ శెట్టి అవార్డు రామ్‌ప్రకాష్ గుప్తా ఆధ్వర్యంలో మరికల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రతిభ కనబర్చిన పదో తరగతి విద్యార్థులకు, మెడి శెట్టి అవార్డ్స్ రాంప్రకాష్ గుప్త గత 12 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కే గోవర్ధన్, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖరెడ్డి,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీమ గోపాల్, వెంకట్రాములు టీచర్,ఎం నరసింహయ్య టీచర్, యువక మండలి అధ్యక్షులు రవికిరణ్ , కుసూరు రవి, యువక మండలి మాజీ అధ్యక్షుడు జే మల్లయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాజేష్, భజరంగ్‌దళ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రవి, రఘు, మరికల్ మండల పరిధిలోని వివిధ ప్రభుత్వప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కరస్పాండెంట్స్ , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలి

• అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

జోగులాంబ గద్వాల : దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన సమాచార శాఖ సిబ్బంది పత్రికా విలేకరులకు అదనపు కలెక్టర్ అభినందనలు తెలిపారు. శుక్రవారం నూతన ఐ డీ ఓ సీ కార్యాలయంలో డీపీఆర్ఓ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ చెన్నమ్మ, కార్యాలయ సిబ్బంది అదనపు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమపథకాలు కార్యక్రమాల పట్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది షాకీర్ నవాజ్, జావిద్, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకర్లు ప్రజలకు సహకరించాలి

• జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

జోగులాంబ గద్వాల : బ్యాంకర్లు రుణాలు అందించడంలో జిల్లా ప్రజలు,రైతులకు సహకరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత అన్నారు. శుక్రవారం ఐ డీ ఓ సీ సమావేశ పుహాల్‌లో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యకు సంబంధించిన రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతులకు అవసరమయ్యే వేరుశెనగ, పత్తి, మిర్చి రుణాలను అందజేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కు శానిటరీ పాడ్స్ పై నాబార్డ్ వారు అవగాహన కల్పిస్తే జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుందని , దీంతో స్వయం ఉపాధి కింద సానిటరీ పాడ్స్ తయారు చేయడానికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఎస్బీ ఐ, ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో జన సురక్ష క్యాంపెయిన్ ఏ ప్రిల్ నుంచి జూన్ వరకు జరుగుతున్నందున అర్హులందరికీ ఇన్సూరెన్స్ వర్తింపు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలలో 53 శాతం సాధించిందని, బ్యాంకుల వారీగా ప్రణాళిక లు రూపొందించుకొని ఈ ఆర్థిక సంవత్సరం మెరుగు పరచాలని అన్నారు. పీఎంఈబీవై, పి ఎం జె బి వై ఇన్సూరెన్స్ పథకాలు అర్హులైన అందరికి అందేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ బ్యాంకులు విద్యకు సంబంధించిన రుణాలు మంజూరు చేయడంలో చాలా వెనుకబడి ఉన్నాయని, విద్యారుణాలు మంజూరు చేయాలని అన్నారు. పీఎం ఈజీపీ, పీఎంఎఫ్ ,ఎంఈజెబీ వై రుణాలు త్వరగా మంజూరు చేయాలని కో రారు. ఆర్బీఐ ఎల్డీఓ డిభోజిర్ బెరుహ మాట్లాడుతూ ఆర్బీఐ ఆదేశాల ప్రకారం ఆర్థిక అక్షరాస్యత సాధించేలా జిల్లాలోని పాఠశాలలలో



ఈ నెల 27న క్విజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, భీమేశ్వర్ రావు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ, తదితర బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం సిట్టింగులు కొనసాగిస్తే చర్యలు తప్పవు

• అదనపు ఎస్పీ నాగేంద్రుడు



నారాయణపేట టౌన్ : జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న దాబాలలో అక్రమ మద్యం సిటింగ్‌లు నడిపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని దాబాల యజమానులను అదనపు ఎస్పీ నాగేంద్రుడు హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు..అదనపు ఎస్పీ , డీఎస్పీ కే.సత్య నారాయణ నారాయణపేట జిల్లా జాతీయ రహదారి 167 పై మరికల్ నుంచి కృష్ణ బోర్డర్ వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న దాబాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న దాబాలలో అక్రమ మద్యం సిటింగులు ఏర్పాటు చేసి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు,రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా పలు దాబా లను తనిఖీ చేసి దాబాల యజమానులు అక్రమ మద్యం సిట్టింగ్లు ఏర్పాటు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని దాబాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల నుంచి జాతీయ రహదారిని కలిపే రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్, వైట్ పెయింట్ వేయించారా లేదా అని తనిఖీ నిర్వహించి జాతీయ రహదారిని కలిపి రోడ్లదగ్గర ఖచ్చితంగా స్పీడ్ బ్రేకర్లు వేయించి వాటికి వైట్ పెయింట్ వేయించాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవుల రవాణా నియంత్రణకు చర్యలు

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లాలో గోవుల అక్రమ రవాణా, గోవుల వధను నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ నాగేంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ డీఎస్పీ కే.సత్యనారాయణ, వెటర్నరీ వైద్యులు డా. శ్రీనివాసు, డా. అనిరుద్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణలోకి గోవుల అక్రమ రవాణాను నియంత్రించడానికి నారాయణపేట జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు.. ఈనెల 25వ తేదీ నుంచి చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఎవరైనా గోవులను రవాణా చేయాలనుకుంటే సంబంధిత వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని, లేనిచో వారిపై కౌస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సీఐ రామ్‌లాల్, ఆర్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : ట్రాఫిక్ ఎస్సై



జోగులాంబ గద్వాల : రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి పట్టు బడిన 13 మంది వాహన దారు లకు ఎస్పీ కే సృజన ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇనిస్టి ట్యూట్ కార్యాలయంలో గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో జిల్లాలో రోజుకు ఒక వ్యక్తి చనిపోతున్నాడని, అలాగే రోజుకు ఇద్దరు రోడ్డు ప్రమాదాల వల్ల పూర్తిగా అంగవైకల్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం సేవిం చడం తప్పు కాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చిన్న, చిన్న తప్పులకు జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. అనంతరం మద్యం సేవించి వాహ నాలు నడపమని, హెల్మెట్, బెల్ట్ ధరించడం, మైనర్లకు వాహనాలు ఇవ్వమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబంది శివకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డుపై రైతులకు అవగాహన

మరికల్ : మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో అగ్రికల్చర్ ఏవో శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది ద్వారా రైతు క్రెడిట్ కార్డుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్ మాట్లాడుతూ రైతు సాథీ క్రెడిట్ కార్డ్ పథకంను హెచ్డిఎఫ్సి బ్యాంక్ ద్వారా తెలంగాణలోని 40 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొకన్నారు. నారాయణపేట జిల్లాలో మరికల్ మండలం ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో రైతులు ఎకరా నుంచి 5 ఎకరాల లోపున్న రైతులకు లక్ష రూపాయల రుణం ఎటువంటి డాక్యుమెంట్ లేకుండా కేవలం రైతుబంధు ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి రైతులు రూపాయి వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రైతుకు ఇంతకు ముందు ఎలాంటి పంట రుణాలున్నా కూడా ఈ రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు భూమి పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ,పాన్ కార్డు జిరాక్స్ రైతుబంధు పడుతున్నటువంటి సంవత్సరం బ్యాంక్ స్టేట్మెంట్, 3 ఫోటోలు ఈ రుణం పొందడానికిపై ధ్రువపత్రాలు జత చేయాల్సి ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్ కుమార్, మరికల్ గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్ , జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి ,ఎంపీటీసీ సీమ గోపాల్, అగ్రికల్చర్ మండల ఆఫీ సరు శివకుమార్, ఏ ఈ ఓ పరశురాం, కనుమనూర్ కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి, వివిధ గ్రా మాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ చైర్మన్



జోగులాంబ గద్వాల : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవ్ అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో వైస్ చైర్మన్ బాబర్ , మున్సిపల్ కమిషనర్ నర్సింహాతో పాటు వార్డ్ కౌన్సిలర్ నరహరిగౌడ్‌తో కలిసి వార్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో గద్వాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. వార్డులలో ఎక్కడైనా పైపులైన్ కొరకు తవ్విన గుంతలున్న వెంటనే పూడ్చివేయాలన్నారు. రోడ్డు వెడల్పు చేయడం మలుపు దగ్గర ప్రజలకు వాహన దారులకు డ్రైనేజీలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని మరమ్మతులు చేయడం, మురుగు కాలువలు, చెత్త చెదారం లేకుండా ఉంచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జవాన్లను ఆదేశించారు. వార్డులో మీకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి, లేదా కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో , మున్సిపల్ అధికారులు డీఈ, ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్లు , బీఆర్ఎస్ నాయకులు , 18వవార్డు యువత పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి : వైద్యాధికారులు

జోగులాంబగద్వాల : గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గర్భం దాల్చినప్పుడు, కాన్పు సమయంలో, ప్రసవానంతరం సంవత్సరం వరకు, అనేక సమస్యలతో బాధపడుతూ ఉంటారని, అందువల్ల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఈ సమస్యలపై గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణులు మానసిక ఆందోళనకు గురైతే వైద్యాధికారులకు చూయించాలని అన్నారు.గర్భిణుల ఎదుర్కొంటున్న సమస్యలను తొందరగా గుర్తించి, చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎస్. స్రవంతి, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సిడి, డాక్టర్ .రాజు ,వైద్య సిబ్బంది కె. మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, రామాంజనేయులు మాధవి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తు చేసుకోండి



జోగులాంబ గద్వాల : అర్హత గల మహిళలు ఈ నెల 25 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్పీ కె. సృజన తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ పర్యవేక్షణలో నడిచే భరోసా -సొసైటీ పర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్,చిల్డ్రన్‌ను జిల్లాలో పోలీస్ శాఖ అధ్వర్యంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. అందులో కాంట్రాక్ట్ బేస్ కింద వివిధ పోస్టులలో పనిచేయుటకు జిల్లాలో అర్హత గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాంట్రాక్టు కింద సంవత్సరం పాటు ఈ పోస్టులకు నియమించి అనంతరం సంవత్సరానికి ఒక సారి వారి నియామకాన్ని పొడగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

Support person : Qualifications:MSW with 2 years experience, age :22 -35 years.

Legal Support Officer :Qualifications:LLB/LLM with 2 years experience, age:35-45 years.

పైన చూపిన పోస్టులకు పై విద్య అర్హతలు ఉన్న మహిళలు ఈ నెల 25 తేది లోగా బయో డేటా, విద్య అర్హత సర్టిఫికెట్ కాపీలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు dbusinessolutionzz@gmail.com లేదా మొబైల్ నెం. 9014052175 ను సంప్రదించాలని కోరారు. దరఖాస్తు ఫారాలను అందజేయాల్సిన చిరునామా: జిల్లా పోలీస్ కార్యాలయం లోని జూనియర్ అసిస్టెంట్ సెల్ నెం: 9502606025 కు అందజేయాలని సూచించారు.

పత్తి పంటకు ఎర్ర తెగులు

• వ్యవసాయ ఉపసంచాలకులు



ఉండవల్లి : ముందస్తుగా వేసిన పత్తి పంటలకు ఎర్ర తెగులు బారిన పడినట్లు వ్యవసాయ ఉపసంచాలకులు సక్రియానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఏబుడిదిపాడు గ్రామం లోని పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువ.. వర్షాలు తక్కువ ఉండటంతో భూముల్లో తేమ లేకుండా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.చీడ, పీడల తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఎర్రతెగులు ప్రధానమైనదని, రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 19 1919 అనే నీటిని కరిగిన రసాయన ఎరువులను ఒక ఎకరానికి కిలో చొప్పున 200 లీటర్ల నీటిని కలిపి మొక్కపై మరియు వేరే వ్యవస్థ తడిసే విధంగా పిచికారి చేయాలని, కార్బన్ ఆక్సైడ్ క్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు. వర్షాలు కురిసిన వెంటనే 20 సూపర్ 10 కిలోల పొటాస్ కలిపి మొక్కల దగ్గరనే నీళ్లు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు విక్రమ్, సుమారెడ్డి , వ్యవసాయ విస్తరణ నాధికారి నాశన బేగం , వ్యవసాయ అధికారి శ్రీలత , రైతులు పాల్గొన్నారు.

డీలర్లకు శిక్షణ..

వ్యవసాయ ఉపసంచాలకులు సక్రినాయక్ ఆధ్వర్యంలో ఆన్లైన్లో లైసెన్స్ పొందిన విత్తన డీలర్లకు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తా జువారి మీటింగ్‌లోని డీలర్లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విత్తనాలు తీసుకునే ప్రతి రైతుకు రసీదు విధిగా ఇవ్వాలని ఆదేశించారు. లైసెన్స్ పొందిన డీలర్లు ఆన్లైన్ విధానంలో ఇతర లైసెన్స్ పొందిన దానిపై ఏ విధంగా అప్లోడ్ చేయాలనే పద్ధతిని డెమో ద్వారా సూచించారు.ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మకూడదని అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీలత, విస్తరణాధికారులు , డీలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

ధరూర్ : మండలంలోని ర్యాలంపాడు నిర్వాసితులకు సిఫ్టింగ్ చార్జ్ నిర్వాసితుల అకౌంట్ లలో నగదు జమ అయిన సందర్భంగా నడిగడ్డ ముద్దుబిడ్డ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ధరూర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు ర్యాలంపడు గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరెమ్మ, ఉప సర్పంచ్ చిట్టెం వెంకటరామి రెడ్డి మాజీ సర్పంచ్లు అంపన్న, ధౌలన్న, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి నర్సింహుల గౌడ్,,చిట్టెం రంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలు, బుడ్డ లక్ష్మన్న, లక్ష్మన్న,పెద్ద నర్సింలు,తిప్పన, ఊరుకుందు, ఖలీల్, ఈరన్న, గోవిందు, చాకలి హనుమంతు, చాకలి నర్సన్న,కందుకూరి తీమప్ప, సురేష్, ఆదాం,గోవిందు, సిరికి నరసింలు, గంజాన రాముడు,వడ్ల ఈరన్న, గోవిందు, బోరింగ్ నరసింలు, జాని,బషీర్, ఆశన్న, వెంకటన్న, హనుమంతు చారి, మదిలెట్టి రెడ్డి, గాలి ఆంజనేయులు, రంగస్వామి, వినోద్,గిడరెడ్డి, వెంకటన్న, తిమ్మ రెడ్డి, బజారన్న, దామోదర్ రెడ్డి, సలాం, దరెన్న, అలాం, ఆదాము, దేవరాజు, దౌలన్న, సవరన్నా, నాయకులు,యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

రైతులకు క్రెడిట్ కార్డుపై అవగాహన

రేవలి : మండలంలోని తలుపునూర్ గ్రామంలోని రైతు వేదికలో హెచ్ డీ ఎఫ్‌సీ బ్యాంకు రీజినల్ ఆఫీసర్ నరసింహ రైతులకు క్రెడిట్ కార్డ్ పై అవగాహన కల్పించారు.పైలట్ ప్రాజెక్టులో భాగంగా రేవల్లి మండ లంలో తలుపునూరు గ్రామాన్ని ఎంపిక చేశామని, గ్రామంలోని రైతులు తాకట్టు లేని పంట రుణాలను పొంది వ్యవసాయ పెట్టుబడులకు వినియోగించుకోవాలని సూచించారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడవద్దని,రైతులకు రూపాయి వడ్డీ హెచ్‌డీ ఎఫ్‌సీ వారు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా అవసరం ఉన్నవాళ్లు కావాల్సిన ఆధార్ కార్డు , పాన్ కార్డు , ఓటర్ కార్డు, రెండు ఫొటోలు , పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు సేవింగ్స్ ఖాతా జిరాక్సులతో హెచ్ డీ ఎఫ్ బ్యాంకు అధికారిని, లేదా వ్యవసాయ విస్తరణ అధికారి అర్చనని సంప్రదించాలని సూచించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్‌కుమార్ ఆయిల్ ఫామ్ సాగువలన కలిగే ప్రయోజనాలను వివరించారు.ఇందుకు కావలిసిన జీలుగు విత్తనాలు రేవల్లి మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, వాటి వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన, గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపిటిసి కురుమతిరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు సురేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.